
మల్దకల్ ఆలయం వద్ద శమీవృక్షానికి పూజలు చేస్తున్న అర్చకులు


గట్టు: ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో మొలకల ఊరేగింపులో పాల్గొన్న మహిళలు, చిన్నారులు


పాగుంట వేంకటేశ్వరస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

# ఊరూరా సంబురం

- ముగిసిన దసరా ఉత్సవాలు
- వైభవంగా అమ్మవారి ఊరేగింపు
- గద్వాల పట్టణంలో పల్లకీపై విహరించిన లక్ష్మీనృసింహస్వామి
- జమ్మి వృక్షాల వద్ద పూజలు చేసిన అర్చకులు, ప్రజాప్రతినిధులు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు, పలు చోట్ల రథోత్సవాలు

గద్వాల టౌన్, అక్టోబర్ 24 : దసరా ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. కోటలో వెలిసిన భూలక్ష్మీ చెన్నకేశవుడు నిత్యం విశిష్ట అలంకరణలో భక్తులకు దర్శనమిస్తూ ప్రత్యేక వాహనాల్లో ఊరేగగా.. లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో నిర్వాహకులు స్వామివారికి ప్రతి రోజూ అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం రాత్రి స్వామివారిని గుండు చెన్నకేశవస్వామి ఆలయం వరకు పల్లకీలో ఊరేగించారు. అనంతరం ఆలయంలోని శమీ వృక్షానికి పూజలు చేసి శమీ పంచుకుంటూ పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పదో రోజు దుర్గ అమ్మవారి విగ్రహాలను ఊరేగించి నదీ అగ్రహారం వద్ద కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

**వాసవీదేవి అలంకరణలో..**

మల్దకల్, అక్టోబర్ 24 : మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు మంగళవారం భక్తులకు నిజరూప దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాగరాజు, వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షు డు నాగరాజు, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

**శమీవృక్షానికి పూజలు**

మల్దకల్, అక్టోబర్ 24 : దసరా పండుగను పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో శమీవృక్షానికి ప్రజలు పూజలు చేశారు. అనంతరం స్వామివారి ఉత్సహ విగ్రహాలను పల్లకీలో దేవరగట్టుకు తీసుకెళ్లి మళ్లీ దశమి కట్ట వద్దకు ఊరేగించారు. గ్రామ చావిడి వద్ద ఆయుధ సామగ్రికి పూజలు చేశారు. పాల్వాయిలో సర్పంచ్ శివరామిరెడ్డి గ్రామ చావిడిలోని బొడ్రాయి వద్ద ఆయుధాలను ఉంచి పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఈవో సత్యచంద్రారెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**మొలకల ఊరేగింపు**

గట్టు, అక్టోబర్ 24 : మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అంబాభవాని అమ్మవారు చివరిరోజు మహిషాసురమర్ధిని, రాజరాజేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో మొలకలను గ్రామంలో ఊరేగించి పూజల అనంతరం శేషంబావిలో నిమజ్జనం చేశారు. పండుగ సందర్భంగా శమీవృక్షానికి పూజలు చేశారు.

**పోటెత్తిన భక్తులు**

కేటీదొడ్డి, అక్టోబర్ 24 : మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో దసరా సంబురాలు ఘనంగా నిర్వహించారు. దుర్గమ్మ, శమీవృక్షానికి పూజలు చేశారు. వెంకటాపురం వేంకటేశ్వరస్వామిని ఊరేగించగా దర్శనానికి భక్తులు పోటెత్తారు.

**పెద్ద చింతరేవులలో..**

ధరూరు, అక్టోబర్ 24 : పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పల్లకీ సేవ, శమీ పూజ చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు స్వామివారి పల్లకీ సేవలో పాల్గొని భజన గీతాలు ఆలపిస్తూ ఊరేగించారు. అదేవిధంగా వస్తు వాహనాలు, వ్యవసాయ యంత్రాలకు ఆయుధపూజ చేశారు. రాత్రికి శమీ వృక్ష పూజలో పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో అర్చకులు చక్రపాణి జోషి, ఆలయ వ్యవస్థాపక వంశీయులు గిరిపాద రావు పాల్గొన్నారు.


ధరూర్: ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఊరేగిస్తున్న అర్చకులు


మల్దకల్ వాసవీ మాత అలంకరణలో అమ్మవారు


జిల్లా కేంద్రంలోని గుంటి చెన్నకేశవస్వామి ఆలయంలోని జమ్మిచెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

## గట్టు యువకులకు సన్మానం


ఉద్యోగాలు పొందిన యువకులను సన్మానిస్తున్న గ్రామస్తులు

గట్టు, అక్టోబర్ 24 : మండలకేంద్రంలోని పంచాయతీ ఆవరణలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వివిధ విభాగాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన మల్లేశ్(సివిల్), ఉదయ్‌కుమార్(సివిల్), రాజ్‌కుమార్(ఫైర్), వీరేంద్ర సాగర్, రామాంజనేయులు, శ్రీఆంజనేయులు(ప్రత్యేక పోలీస్)ను గ్రామ స్వరాజ్యం కమ్యూనిటీ ఆర్గనైజేషన్, రిటైర్డ్ కండక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ కండక్టర్ భరత్‌కుమార్ మాట్లాడుతూ ఒకే గ్రామం నుంచి ఆరుగురు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక కావడం గొప్ప విషయమన్నారు. ఉద్యోగాలు సాధించిన యువకులు సమాజాభివృద్ధికి తోడ్పాటునందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణ, గ్రామ స్వరాజ్యం అధ్యక్షుడు రాజుసాగర్, మాజీ సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహం

కేటీదొడ్డి, అక్టోబర్ 24 : క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన ప్రోత్సాహం ఉంటుందని బీఆర్ఎస్ నాయకుడు గోపి అన్నారు. వెంకటాపురంలో దసరా సందర్భంగా నిర్వహించిన క్రికెట్ వీపీఎల్ లీగ్ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా విజేతలకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో క్రికెట్ లీగ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను ఆదరించాలి

- బండ్లను మరోసారి గెలిపించాలి
- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్

గట్టు, అక్టోబర్ 24 : బీఆర్ఎస్‌ను ఆదరించి ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మాచర్లలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన మంగళవారం సందర్శించి నాయకులు, కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, లబ్ధిదారులకు అందిన వ్యక్తిగత లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రచారం ముమ్మరం చేయాలన్నారు. సమావేశంలో సర్పంచ్ సిద్ధిరామప్ప, గట్టు మాజీ సర్పంచ్ మోహన్‌గౌడ్, నాయకులు రామునాయుడు, కృష్ణ, వెంకటేశ్, మునిచంద్రగౌడ్, ఇంజన్నగౌడ్, మురళీకృష్ణగౌడ్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.


మాచర్ల పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో శ్రీధర్‌గౌడ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**
★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘1’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. Cont. 7799955358, 7799955357
NT-MBNR

**WANTED**
★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. Call +91 9059899575, 9885781835, 9398226899
NT-MBNR

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**PLOT FOR SALE**
★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**LAND FOR SALE**
★ C.C. కుంట మండలం, లాల్‌కోట మరియు నెల్లికొండి మధ్యలో నెల్లికొండి శివార్, 100 ft BT Road (Bus Road) కు ఆనుకొని వున్న భూమి 2 ఎకరముల 18 గుంటల అమ్మకమునకు కలదు. సంప్రదించగలరు. బెటర్ ప్రాపర్టీ ఫర్ ఇన్వెస్ట్మెంట్. లొకేషన్ పంపబడును. ఓనర్ సెల్ : 9440075532.
NT-MBNR

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794